బాలమిత్ర ,డిసెంబరు-1986,పుట : 6-9.  రామలక్ష్మి - హైదరాబాదు

## శ్రీరాఘవేంద్ర మహిమ

నేను మొదటిసారిగా శ్రీ రాఘవేంద్రుని సినిమాలో చూచి, ఆయన మహిమ తెలుసుకున్నాను. ఆరోజు సాయంత్రం టి.వి.లో శ్రీ రాఘవేంద్ర చరిత్ర సినిమా అని పిల్లల ద్వారా తెలుసుకుని; "మీ రాఘవేంద్రుడు మహిమగలవాడయితే, మనకు రెండు రోజుల నుండి కరెంటు లేదుకదా! ఈ రోజు ఆయన చరిత్ర మనం చూడాలంటే, కరెంటు తెప్పించమనండి!" అని వెక్కిరించాను. అప్పటికి ఆయన గురించి ఏమీ తెలియదు నాకు! విచిత్రం! సరిగ్గా సినిమాకి ఐదు నిమిషాలముందు మాత్రం కరెంటు వచ్చింది. అందరి ఆనందానికి అంతేలేదు మరి! నాకూ ఆనందం, ఆశ్చర్యం - రెండూ కలిగాయి. సినిమాద్వారా అన్నీ చూడగలిగి, తెలుసుకోగలిగాను. అంతే! నెల తిరక్కుండానే - అంటే 1985 డిసెంబర్ 25 ని బలవంతంతో మా వారిని తీసుకుని మా బాబుతోసహా "మంత్రాలయం" వెళ్ళాను. మావారు "స్వామిని దర్శించి, రాత్రి అందరితోపాటు మనం కూడా అరుగుల మీదే పడుకుం, మర్నాడు ఉదయం వెళ్ళిపోదాం!" అన్నారు. "అలాకాదు; నేను మూడు రోజులు ఖచ్చితంగా ఉందామన్న ఉద్దేశంతో వచ్చాను. హాయిగా మనం లాడ్జిలో వుందాం!" అన్నాను. "వీల్లేదు, నేను చెప్పినట్లు విన్నావంటే, మరో రెండు మూడు పుణ్యక్షేత్రాలు కూడా దర్శించి రావచ్చు - పట్టులో పట్టుగా!" అన్నారు. అదేవిధంగా ఆయన కోరిక - ఏ లాడ్జిలోనూ - గురువారం మూలంగా - కాళీల్లేవోవటం వలన స్వామిదర్శనం అనంతరం అరుగులమీదే గడపవలసి వచ్చింది. "మీ కోరికే నెరవేరింది!" అంటూ గొణుక్కుంటూ ఆ రాత్రి ఉత్సాహం లేకుండానే గడిపాను.

గురువారం మూలంగా దర్శనం బాగా దొరకలేదు. మర్నాడు బాగా దర్శించి, ఆలయంలోనే చాలాసేపు గడిపి బయలుదేరాలనుకున్నాము. తీరా తెల్లవారేసరికి 'వేళ కాని వేళ' అన్నట్టుగా అయినప్పటికీ నాకు అడ్డువచ్చింది!! ఇహ చే1సేదిలేక లాడ్జీలో ఆ నాలుగు రోజులూ గడిపివేసాము! నాలుగోరోజు తెల్లవారుజామున కలలో రాఘవేంద్రుడు కనిపించి, "నీ భర్త కోరికే కాదు; 'నాల్గురోజులుండటానికే వచ్చాను' - అన్న నీ కోరికా తీర్చానా? ఇక ఆలయంలో నన్ను దర్శించి బయలుదేరండి!" అన్నారు.

చటుక్కున లేచి, మా వారిని లేపి కల గురించి చెప్పగా ఆశ్చర్యపోయారు!.

మహదానందంతో శ్రీ రాఘవేంద్రుని బృందావనం దర్శనం చేసుకుని, ఆయన ప్రసాదం ఆరింగి 'మహానంది' - చూడాలని నంద్యాలకు బయలుదేరాం. కాని, అర్ధరాత్రికి బస్ నంద్యాలను చేరుకుంది. రాత్రులందు

వూరిలోకి పోవడం మంచిది కాదని, అదే బస్‌లో తిరుపతికి బయలుదేరాం. తిరుపతిలో రెండు రోజులు వుండి అక్కడ నుండి రైలులో హైద్రాబాద్‌కు ప్రయాణమయ్యాం.

రైలులో కూర్చుని, "అయ్యో రాఘవేంద్రుని ఫోటో ఒకటి కొనుక్కొని రావలసింది. ఆ సంగతే మర్చిపోయామే! హైద్రాబాద్‌లో దొరికినా 'మంత్రాలయం'లో కొన్న దారి వేరుకదా! పిచ్చి వాళ్ళలా యిద్దరం మర్చిపోయాము!" అనుకుని బాధపడ్డాము. "పోనీ, మరోసారి ఆయన్ని స్టేషన్‌లో నుంచయినా చూసి తృప్తిపడదాం, "మంత్రాలయం" స్టేషన్ రాగానే నీకు మెలకువ వస్తే, నన్ను లేపు. నాకు మెలకువ వస్తే నిన్ను లేపుతా అని యిద్దరం కలిసి దణ్ణం పెట్టుకుందాం!" అన్నారు. మావారు. నమ్మకం కుదిరితే - నాకన్నా నమ్మకం ఎక్కువ భక్తీ ఎక్కువ మా వారికి ! డిసెంబర్ నెల అతి చలి మూలంగా హాయిగా నిద్రపోయాం ముగ్గురం! రెండు గంటలు కావస్తోంది. "లేవండీ, యింకా మొద్దుల్లా పడుకున్నారేం? మీరు కోరుకున్న స్టేషన్ వచ్చింది. ఇక్కడ రైలు రెండు నిమిషాలకన్నా ఆఘదు!" అంటూ యిద్దర్నీ ఎవరో తట్టి లేపినట్లు అయింది. ఇద్దరం చటుక్కున లేచి, యినప కిటికీ, అద్దం కిటికే, తెరచి చూశాము! ఎదురుగా "మంత్రాలయం" అనే బోర్డు కనిపించింది. దూరంగా ట్యూబులైట్ల వెలుగులో మందిరం కనిపించింది. దణ్ణం పెట్టుకుని "మహిమాన్వితమైన మమ్మల్ని తరచు నీ సాన్నిధ్యానికి పిలిపించుకో స్వామీ!" అనుకున్నామో లేదో ట్రైన్ కదిలి, వేగాన్ని అందుకుంది. ఊరునీ, స్వామినీ దూరంచేస్తూ, "మొద్దుల్లా పడుకున్నా చివరిగా యాత్రకోరిక తీర్చాలని తట్టిలేపాడు - ఆ మహానుభావుడు!" అని అనుకుంటూ పరవశిస్తూ ఆయన మాకు అడుగడుగునా యాత్రలలో చూపించిన మహిమనలను వల్లించుకుంటూ, యింక నిద్రపోకుండా ఆయన కబుర్లే చెప్పుకుంటూ కూర్చున్నాము. త్రీ టైర్ బెర్త్ అవటంవలన మా పక్కన ఒకాయన మాతోపాటే ప్రయాణిస్తూ వస్తున్నాడు. ఒక సూట్‌కేస్ ఒక చిన్న ప్లాస్టిక్ పేపర్ సంచి ఆయన వస్తువులు! స్టేషన్ రాగానే, ఆయన మాకన్నా ముందు సూట్‌కేస్ పట్టుకుని దిగిపోయాడు. పాపం! పై బెర్త్ మీద పడుకున్నాడుకదా! - ఆ పేపర్ సంచి పై బెర్త్ మీద మరచి వెళ్ళిపోయాడు. "మన వస్తువులేమీ మర్చిపోలేదదలు కదా!" అని అనుకుంటూ, అన్ని బెర్త్‌లూ వెదికిన మా వారికి ఆ సంచీ దొరికింది. అందులో విభూదిదండ, "సర్వసిద్ధి" యంత్రం - అని రాసున్న రక్షరేకు, "శ్రీరాఘవేంద్రుని పంచముఖ ఆంజనేయస్వామి వారితో వున్న ఫోటో, పటికబెల్ల ప్యాకెట్ - ఉన్నాయి. "అయ్యో, పాపం ఆయనదే కదా ఈ సంచి! మర్చిపోయి వెళ్ళిపోయినట్లున్నాడు. కనపడితే ఇచ్చేద్దాం!" అనుకుని రైలు దిగాం. ఎంత గాలించి చూచినా ఆయనెవరో మాకు కనిపించలేదు. అంత జనంలో గుర్తుపట్టలేక పోయాం కూడా!

ఇంక చేసేదిలేక సంచిని యింటికి తెచ్చుకున్నాం. మా యాత్రా విషయాలను విన్న మా పెద్దలు - చిన్నలు ఆయన మహిమలకు చాలా ఆశ్చర్యపోయారు. "సహజంగా యిద్దరూ భయం, భక్తి కల వారు కాబట్టి, అన్యధా భగవంతుడు మీకు అండగా వుంటూ, తన మహిమలను చూపించాడుఏ!" అన్నారు మా నాన్నగారు.

"తీర్థయాత్రలకు వెళ్తే, అక్కడ నుంచి కొన్ని ముఖ్యమైన వస్తువులను కొనుకురావాలి. అలా మీరు తెలియక తేలేకపోయినా, శ్రీ రాఘవేంద్రుడు - అన్నీ ఆయన ఎవరిద్వారానైనా, పుట్టింటికి వచ్చి వెళ్ళే ఆడపిల్లకు సర్ది యిచ్చినట్టుగా, అవన్నీ మీకు అందింaరు. చాలా మహిమ చూపించారు - ఈ విషయంలో. "అయ్యోఏ! ఫోటో అయినా కొనుక్కోలేదే!" అన్న మీ బాధా తీరింది! అంది మా అమ్మ. ఈ విధంగా ఎన్నో మహిమలను నమ్మకంలేని మాలాంటి వారికి కూడా తన మహిమద్వారా చూపించి, తన వశంచేసుకోవటమే - ఆయనలోని అద్భుతమైన మహిమ - అని చెప్పవచ్చు! నమ్మిన వారికి వెన్నంటివుండి తన మహిమలతో ఆదుకోవటం, కోరికలు తీర్చటంలో శ్రీరాఘవేంద్రునికి శ్రీరాఘవేంద్రులే సాటి!".